ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 21 మార్చి , 2026 | పేజీలు : 06

## సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందిస్తా

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పట్టణంలోని శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మ కటాక్షంతో తనపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలు అందించడం తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,నాయకులు పన్నాల రాఘవ రెడ్డి,మురారి శెట్టి కృష్ణమూర్తి నాగులవంచ వెంకటేశ్వర రావు,స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్ – మిశ్రమ బడ్జెట్

### బడ్జెట్ కేవలం అసెంబ్లీ ప్రసంగాలకు పరిమితం కాకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉండాలి: సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026/27 వార్షిక బడ్జెట్‌పై సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌ను ఆయన మిశ్రమ బడ్జెట్గా అభివర్ణిస్తూ, ప్రజలు ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు అందించేలా ఇది లేదని విమర్శించారు. ముఖ్యంగా వృద్ధాప్య, విధవ, దివ్యాంగుల పెన్షన్లను రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు.గీత కార్మికులు, యాదవులు, ముది రాజులు, చేనేత కార్మికులు వంటి సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వర్గాలకు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని తెలిపారు.విద్యా రంగానికి కనీసం 20 కేటాయించాలని కోరుతున్నప్పటికీ, కేవలం 8 మాత్రమే కేటాయించడం బాధాకరమని అన్నారు. అదే విధంగా ఆరోగ్యరంగానికి 4 మాత్రమే కేటాయించడం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందే అవకాశాలు తగ్గుతాయని పేర్కొన్నారు.అయితే ఇందిరమ్మ బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించడం ఒక సానుకూల అంశమని గుర్తించారు.నిరుద్యోగ యువత సమస్యలపై బడ్జెట్ సరైన దిశా నిర్దేశం చేయలేకపోయిందని, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టిపై స్పష్టమైన ప్రణాళికలు లేవని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని అన్నారు.మొత్తంగా ఈ బడ్జెట్ కేవలం అసెంబ్లీ ప్రసంగాలకు పరిమితం కాకుండా,నిజంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉండాలని ఆయన సూచించారు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పారదర్శక విధానాలు అవలంబించాలని,ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ పక్షాన కోరారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ముస్లిం సోదర, సోదరీ మణులకు రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర రంజాన్ మాసం సహనాన్ని, సేవాభావాన్ని సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా సామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికి ఆరోగ్యం, సంతోషం కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

### మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రంజాన్ పండుగను ఐక్యతతో జరుపుకోవాలని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఫలించాలని, త్యాగాలకు, మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు. తెలంగాణలో కుల మతాల ఐక్యతను పెంచిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. ఆయన హయాంలోనే పండుగల ప్రాధాన్యత పెంచామన్నారు.

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం రంజాన్ ఈద్‌ఉల్‌ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు,బంధు మిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుక జరుపుకోవాలని అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంద న్నారు.

### సూర్యాపేటజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా ప్రజలకు రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల (జకాత్) ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుంద న్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని కోరారు.

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ నెల రోజులపాటు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేస్తారన్నారు. రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. పండుగను సూర్యాపేట నియోజక వర్గంలో కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఇక్కడి ప్రజల ఐకమత్యానికి ప్రతీక అన్నారు.

## 18 సిలిండర్లు స్వాధీనం

**ప్రజాపక్షం/హాలియా:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం హాలియాలోని వివిధ హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టీ స్టాలల్లో అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. డిసిఎస్ఓ వెంకటేష్,ఎన్ ఫోర్స్ మెంట్ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో అక్రమంగా వినియోగిస్తున్న 18 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.అక్రమంగా ఎవరైనా వాణిజ్యపరమైన సిలిండర్లను వినియోగిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిసిఎస్ఓ వెంకటేష్ తెలిపారు.ఈదాడుల్లో పౌరసరఫల అధికారులు ముక్తార్, దీపక్ కుమార్,ముబీనుల్లా,సైదులు,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు





### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశీలించి టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ఓ ప్లాంట్‌లో మంచి నీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ నీ జీవిత లక్ష్యం ఏమిటి అని విద్యార్థినిని అడగగా విద్యార్థి పోలీస్ అవుతానని సమాధానం తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకొని కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని తెలిపారు. వెనుకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ తరపున ముస్లీం సోదరులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పి కె నరసింహ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలను మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి మెలిసి జరుపుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగి, అందరూ వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లి సమాజంలో శాంతి స్థాపనకు అందరూ కృషి చేయాలని కోరారు.

## ముందస్తు రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఫుడ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ రంజాన్ మాసం విశిష్టతను తెలియజేయడంతో పాటు ముస్లీంలు నెల రోజుల కఠినమైన ఉపవాసాలు ఉండి పండుగ ప్రత్యేక నమాజులు ఖురాన్ పటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తుమ్మలూర్దు మాద్రెడ్డి, పాఠశాల డైరెక్టర్ తుమ్మా సరిత, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కృష్ణారావు, భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోఫా



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆర్ట్స్ అసోసియేషన్ తరపున కలీం ఆర్ట్స్ వారికి అసోసియేషన్ పెద్దలు మన్సూర్, ఖాదీర్ ఆధ్వర్యంలో రూ.25వేల విలువ గల తోఫాను ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ముస్లీం అయిన కలీంకు తమ అసోసియేషన్ నుండి సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. కలీం రంజాన్ పండుగను తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, పవన్, శ్రీను, భవాని, సతీష్ పాల్గొన్నారు.

## తోఫాలు, దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లీం సోదరుల, సోదరిమణుల సంక్షేమ కోసం తోఫాలు, చీరలు, లాల్చి, ఫైజామంలను పంపిణీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ముస్లీం మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె చాంద్‌మియా అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ముస్లీంలకు తోఫాలు, దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మస్తాన్, ఖాసీం, సఫియా, మీరా, సైదా ఉస్సేన్, మదార్‌సాబ్, ముస్తాఫా, నాగుల్‌మీరా, సైదా పాల్గొన్నారు.



## బిజెపి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి



**ప్రజాపక్షం/చండూరు:** బిజెపి కాంగ్రెస్ పై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని , రాజకీయంగా ఎదుర్కోలేని దమ్ములేక దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. గురువారం చండూరు రహదారి బంగ్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆదివారం చండూరులో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవకు కాంగ్రెస్ పార్టీపై రుద్దుతున్న బిజెపి నాయకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గొడవకు పాల్పడిన 16 మందిలో 12మంది బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఉండగా ఆ పార్టీపై ఆరోపణలు చేయకుండా కేవలం నలుగురు మాత్రమే ఉన్న కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గొడవలో ఉన్న వారు మున్సిపల్ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన కార్యకర్తల వివరాలను మీడియా సమావేశంలో తెలిపారు. దోటి కిరణ్ అనే ఇసుక మాఫియా చేసే వ్యక్తి అతని స్నేహితుతులతో జరిగిన గొడవను కుట్ర పూరితంగా పార్టీలకు ఆపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భైతరాజు దశరథ , చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కౌన్సిలర్లు కోడి సుష్మావెంకన్న, బుషిపాక వాసు,కటకం రమేష్ , భీమనపల్లి శేఖర్ , పున్న ధర్మేందర్ పాల్గొన్నారు.

## రోబోటిక్ టెక్నాలజీతో ఆపరేషన్లు సులభం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విజ్ఞానాన్ని అందించుకోని వైద్య శాస్త్రంలో ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించబడుతున్నాయని అందులో భాగంగా రోబోటిక్ టెక్నాలజితో అసాధ్యమైన ఆపరేషన్ సైతం సులభంగా చేయవచ్చని హైద్రాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న ఇద్దరు వ్యక్తుల కాళ్లను రోబోటిక్ చికిత్స ద్వారా సక్సెస్ చేశామన్నారు. దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన అడావత్ బిక్య, కోదాడకు చెందిన పి.లక్ష్మారెడ్డి అనే ఇద్దరు రోడ్డు ప్రమాదంలో ఇరువురి కాళ్లు పూర్తిగా ఛిద్రమయ్యాయని అన్నారు. అసాధ్యమైన వీరి ఆరోగ్యాన్ని తమ రోబోటిక్ పరిజ్ఞానం ద్వారా సుమారు 5గంటల పాటు శ్రమించి ఆపరేషన్‌ను సక్సెస్ చేశామన్నారు. దేశంలోని అత్యంత నిపుణులు కలిగిన వైద్య బృందం యశోద ఆసుపత్రిలో ఉన్నారని, కష్టతరమైన ఆపరేషన్లు సైతం సులభంగా చేసి రోగి ప్రాణాలను కాపాడేందుకు అత్యంత నిబద్ధతతో సర్వీస్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ రాంప్రకాశ్ తోపాటు తదితరులు ఉన్నారు.

## సెల్ ఫోన్లు వీడండి... బహుమతులు అందుకోండి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సెల్ ఫోన్లు వీడండి... బహుమతులు అందుకోండని పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ అన్నారు. పాఠశాలలో శుక్రవారం లీవ్ మొబైల్ లివ్ నొబైల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను గమనించి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండే విద్యార్థులకు నోబైల్ బ్యాడ్జెస్, గిఫ్ట్స్అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుత ఎన్ ఫోర్స్‌మెంట్(ఈపీఎఫ్) ఆఫీసర్ అలుగుబెల్లి అనూష మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, ఆటలు తప్ప మరే ధ్యాస ఉండరాదన్నారు. అవసరమున్నా లేకున్నా స్మార్ట్ ఫోన్ వాడడం ఫ్యాషన్ అయిందన్నారు. అవసరానికి మించినత అతి వినియోగం ఏదైనా అనర్ధమేనన్నారు. విద్యార్థులను అన్ని విభాగాల్లో ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధర్మానాయక్, పాఠశాల డైరెక్టర్ జయరాజన్, హెచ్‌ఎం సుజయ్, ఉపాధ్యాయులు రాధికా, ప్రసాసద్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కాకతీయ విద్యార్థులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వెలువడిన శ్రీనివాస రామానుజన్ మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ ఫలితాల్లో పట్టణానికి చెందిన కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హరినారాయణ మాట్లాడుతూ పి.నితీష్, బి.దీక్షిత, చీదళ్ల నిక్షిత్, ఎం.శ్రీరామ్, సీహెచ్.సుశాంత్, వి.అక్షర, ఎం.రిషికేషన్, వై.వేదిక్‌రెడ్డి, సీహెచ్.శ్రీవాణి, బి.నిఖిత, ఎల్.ఇషాంత్, ఎం.శ్రీరామ్, ఎన్.సాయిరోహిత్‌లు శ్రీనివాస రామానుజన్ మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా శోభన్‌బాబు వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రముఖ వెండి తెర నటుడు, కథా నాయకుడు స్వర్గీయ శోభన్ బాబు వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శోభన్‌బాబు 18వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో నిర్వాహకులు, సామాజికవేత్త గుండా రమేష్ పాల్గొని 1959వ వసంతంలో తన నట ప్రస్థానాన్ని ప్రారంభించి సుమారు 220కు పైగా చిత్రాలలో నటించి ఆంధ్రుల ఆరాధ్య దైవంగా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు, మంచాల శేఖర్, బుద్ధ శ్రీనివాస్ పాల్గొన్నారు.





## రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం పల్లె మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సమావేశంలో ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల పై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ చర్లగూడెం ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగు నీరును అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎల్బీసీ సొరంగ టన్నెల్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్టులు, రహదారి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల ఏర్పాట్లలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సాగు నీరు సాధనకై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, నరసింహ యాదయ్య పాల్గొన్నారు.

## నూతన సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కీలకమైన అడుగు పడింది. సూర్యాపేట ఎస్ఈ శ్రీనివాస్ శుక్రవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ప్రతిపాదన సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో రాయినిగూడెం, ముత్యాలనగర్, కాల్వపల్లి, సర్వారం, కాచవారిగూడెం, లింగగిరి గ్రామాల్లో తీవ్రంగా ఉన్న లోవోల్టేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకునేందుకు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయినిగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ గుండు రామాంజీగౌడ్, ఎఈ గన్నసాయి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సునీత, ఎఎల్‌ఎం రాజు పాల్గొన్నారు.

## ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పరీక్షన్‌రాజ్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేటకు చెందిన సూరారపు పరీక్షన్ రాజ్ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శుక్రవారం నియమించబడ్డా రు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి అడ్వకేట్ ప్రియాంక కక్కర్ ఆదేశాల ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లాలోజు వర్కింగ్ కన్వీనర్ బుర్ర రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అన్సారి చేతుల మీదుగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీ తెలంగాణ అధికార ప్రతినిధి సూర్యాపేట జిల్లా ఇంచార్జి పరీక్షన్ రాజ్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, పార్టీ అభిమానాలు, కార్యకర్తలు, సూర్యాపేట నియోజక వర్గ ఓటర్లు శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లీం సోదరసోదరీమణులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్ధ శుక్రవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గునాలను పంచుతుందని, తెలంగాణాలో గంగా జమున తహజీబ్‌కు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లీం మైనార్టీల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేసిందన్నారు.

## బడ్జెట్‌లో బిసిలకు మొండిచేయి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో బీసీలకు మరోసానిరి మొండి చేయి చూపించిందని తెలంగాణ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కేటాయింపులు 12,511 కోట్లు అయినా 3.85శాతం మాత్రమే బీసీలు గమనించాలన్నారు. బడ్జెట్‌లో కేటాయింపుల పెరుగుదలకు గొంతెత్తాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఊసే లేదని, బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్లు లేవన్నారు. ఇది ముమ్మాటికి బీసీ వ్యతిరేక బడ్జెట్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు.

## బడ్జెట్‌లో కేవలం రూ.12,511కోట్లేనా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: రూ.3.24లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.12,511కోట్లు కేటాయించడం అన్యాయమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం హామి ఇచ్చి ఇప్పుడు మాట తప్పిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదని అన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ కార్పోరేషన్‌ల ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను సవరించైనా బీసీలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మానవత్వానికి మతం లేదని, ఐకమత్యమే గ్రామ సౌభాగ్యమని చాటిచెబుతూ మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో ముస్లీం సోదరులకు స్థానిక మజీర్ నందు అత్యంత వైభంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో సోదరభావాన్ని చాటుతూ గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తమ ఉదారతతో విందు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, ఉపసర్పంచ్ సొంటి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, ఉప్పుల రామ్‌రెడ్డి, వార్డు సభ్యులు దేవిరెడ్డి సునంద రాంరెడ్డి, బండి వినీత చిన్న కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందించడం పట్ల వారికి ముస్లీం మత పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా సుమారు 50 మంది పేద ముస్లీంలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లీంలు ఎంతో నిష్టతో, సహనం, క్రమశిక్షణతో 30 రోజుల పాటు ఉపవాసం ఉంటారన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేయడం తమ ఫౌండేషన్ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సయ్యద్, యూసుఫ్ షరీఫ్, వల్ల దయాకర్, సజ్జన్ నాయక్ పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పశువుల సంత వేలం పాట బుధవారం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ పశువుల సంత వేలంపాటను మార్చి 25వ తేది బుధవారం రోజున ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అధికారుల సమక్షంలో నిర్వహించబడుతుందని ఇంచార్జీ ఎంపిడివో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పానుగోతు డాకు, సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డిలు శుక్రవారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పశువుల సంత వేలం పాట ఒక సంవత్సరం కాల వ్యవధి వరకు అనగా ఏప్రిల్ 01,2026 నుండి మార్చి 31,2027 వరకు మాత్రమే అని అన్నారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు 24వ తేది సాయంత్రం 5 గంటల లోపు రూ. 10లక్షల డిడి ని గ్రామ పంచాయతీలో ఇవ్వాలని అన్నారు. వేలం పాట దక్కించుకున్న వ్యక్తి నాలుగవ వంతు డబ్బులను 7రోజుల లోగా గ్రామ పంచాయతీలో చెల్లించాలని అన్నారు. మిగిలిన డబ్బులను 9 నెలలకు సరిపడు అడ్వాన్స్ చెక్కులను పంచాయతీ కార్యదర్శి కొండమల్లేపల్లి పేరుమీద ఇవ్వాలని అన్నారు. సంతలో గ్రామ పంచాయతీ నిర్ణయించిన ఫీజుల ప్రకారమే గుత్తేదారు వ్యాపారుల వద్ద వసూలు చేయాలని అన్నారు. వేలం పాటలో తుది నిర్ణయం వేలం పాట అధికారికి మాత్రమే ఉంటుందని అన్నారు. వేలం పాటలో సెల్ ఫోన్లు అనుమతించబడవని, ముందస్తుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన పాసులు ఉన్న వ్యక్తులను మాత్రమే అనుమతి ఇస్తారని తెలియజేశారు.

## లంచగొండిపై చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎమ్‌డి మస్తాన్ జాని అనే ఉద్యోగి సమయపాలన పాటించకుండా ఆఫీసుకు వస్తూ పోతూ, ఆఫీస్ సమయంలో తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, కార్యాలయం పనివేళల్లో రోడ్లపై తిరుగుతూ కార్యాలయంకు వివిధ పనులపై వచ్చే ప్రజల నుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నాడని అతనిని వెంటనే సస్పెండ్ చేసి తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చెన్నగాని బలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట కలెక్టర్, నల్లగొండ జిల్లా రిజిస్టర్‌లకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి మస్తాన్ జానీ మ్యారేజీ సర్టిఫికెట్‌కు రెండువేల నుండి మూడువేల వరకు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, పనిని బట్టి పారితోషకం అనే రీతిలో ఈసి, సిసి కాఫీలకు కూడా నగదు సమర్పించుకోవాల్సిందేనని తెలిపారు. ప్రతి ఒక్కరినుండి నగదు ఇస్తేనే కార్యాలయంలో పని అవుతుందనే తరహాగా తన వ్యవహారం 3 మార్టిగేజీలు, ఆరు రిజిస్ట్రేషన్లు లా కొనసాగుతుందని అన్నారు. మస్తాన్ జానీపై వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సినిమా డైరెక్టర్‌గా అడ్లూరు వాసి



**ప్రజాపక్షం/నకిరేకల్(శాలిగౌరారం)** : మండలంలోని అడ్లూరు గ్రామ వాసి దేశెట్టి రంజిత్ కుమార్ గత 20 సంవత్సరాలుగా సినీ ఫీల్డ్ లో వివిధ హోదాల్లో పనిచేసి నేడు తన డైరెక్షన్లో కొత్త సినిమాను ప్రారంభించారు.హైదరాబాద్ లోని మాదాపూర్ కాకతీయ ఇల్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో రంజిత్ కుమార్ దర్శకునిగా స్వాన్ ఎంటర్టైన్మెంట్ సుభాకరి ఇన్ఫ్రా అండ్ మీడియా బ్యానర్ లో రవీంద్ర తేజ్,ఆరియా మోడీ హీరో హీరోయిన్లుగా తీయబోయే నూతన సినిమా లవ్ వాలా ను తెలుగు ప్రఖ్యాత దర్శకులు కొరటాల శివ,బుచ్చిబాబు శుక్రవారం క్లాప్స్ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజిత్ కుమార్ ఎన్నో ఏళ్లుగా కష్టనష్టాల కోర్చి సినిమా ఫీల్డ్ లో పనిచేస్తున్నాడని,ఈ సినిమా భారీ స్థాయిలో విజయం సాధించి,రంజిత్ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరుకున్నట్లు తెలిపారు.అడ్లూరు వాసి సినిమా దర్శకుడుగా నూతన సినిమాను మొదలెట్టడంతో గ్రామ వాసులు యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో వారి ఉద్యమాలను అణిచివేయలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వంటెపాక వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన సందర్భంగా,వంటెపాక వెంకటేశ్వర్లు సహా ఆశా వర్కర్లను నకిరేకల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రేణుక,హైమావతి,వెంకటమ్మ,నిర్మల,సుజాత, కృష్ణవేణి పాల్గొన్నారు.



## హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్మదరెడ్డి, రంగరాజు రుక్మారావు, బూర మల్సూర్, చలమల్ల నర్సింహ్మా, బండపల్లి పాండురంగాచారి, ఫణింద్ర నాయుడు, రవి వర్మ పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు పంపిణీ



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని తుమ్మల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదిశంకర గోశాలలో పశువులకు, గేదెలకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.జ్యోత్స్న మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన ఆవులు, గేదెలలో విపరీతమైన జ్వరము, కాళ్ళకి, నోట్లో పుండ్లు ఏర్పడడం, పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, చూడి పశువులు ఈడ్చుకుపోవడం, మేత సరిగా మేయకపోవడం లక్షణాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 18 ఆవులకు, 12 గేదెలకు, 5 దూడలకు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజేందర్, మండల నరసింహ స్వామి, పాడి రైతులు శవ్వ శ్రీను, దేశగోని సుధీర్ పాల్గొన్నారు.

## ఉగాది విశిష్ట సేవ పురస్కారం




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు నీలం శేఖర్, ఉపాధ్యాయులలో సామాజిక సేవకి గుర్తింపుగా ఉగాది విశిష్ట సేవ పురస్కారాలలో మానవతా సేవా సారథి అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ కళా వేదిక ప్రాంగణంలో ప్రాగ్నిక ఆరట్స్ అకాడమీ, గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ వారు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు ప్రవీణ్ మరియు పారిజాత ఉమ్మడి తెలుగు రాష్ట్రాలనందు ఉపాధ్యాయులలో ముగ్గురిని గుర్తించి వారికి అవార్డు అందించి సన్మానం చేశారు. ఎంఈఓ గవ్వ జ్యోతి, దొడ్డి స్వామి, శేఖర్, సురేందర్ రెడ్డి, బాసరాజు యాదగిరి, మట్టా రెడ్డి, తీగల జాన్ రెడ్డి, కమలాదేవి, భవాని, సీనా రెడ్డి, మణి, సైదులు, రవి, కుమార స్వామి, మధుబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మృతదేవానికి నివాళుల ర్పించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్యపాల్గొన్నారు.




## లేబర్ కోడ్‌లు కార్మికులపై ప్రభావం

**ప్రజాపక్షం/రామన్నపేట** : కార్మిక ఉద్యమ నాయకుడు తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలు నిర్మించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి తిరందాసు గోపి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా రామన్నపేట సిఐటియు మండల కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం 'లేబర్ కోడ్లు కార్మికులపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి రాము, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

## దైద నివాళులు



**ప్రజాపక్షం/నకిరేకల్** :మండలంలోని ఎరసానిగూడెంలో కడారి జానయ్య యాదవ్ కుమారుడు కడారి శివాజీ యాదవ్(18) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతదేహానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ నివాళులు అర్పించి,దహన సంస్కారాల కోసం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాపాల రాఘవరెడ్డి,కొమ్మన వైన శంకర్ యాదవ్, చెరుకు యాదయ్య,నాలుగో వార్డు మెంబర్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చివ్వేంల** : ఈనెల 23న మండల కేంద్రంలో జరిగే సిపిఎం సూర్యాపేట నియోజక వర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు కోరారు. శుక్రవారం మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరాన్‌పై యుద్ధం మూలంగా దేశంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. కేంద్రం ప్రజాస్వామ్య దేశాలతో కలిసి యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయాలని కోరారు. మండల కమిటి సభ్యులు కలగాని సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఇట్టమల్ల స్టాలిన్, పారేపల్లి వెంకయ్య, బొప్పాని సులేమాన్, కొల్లూరి బాబు, నాగయ్య పాల్గొన్నారు.



## కృతజ్ఞతల వేదికగా...





**ప్రజాపక్షం/నకిరేకల్** : తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నూతనంగా నియమితులైన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలు కృతజ్ఞతల వేదికగా మారాయి.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేమ నరేందర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన కలుసుకున్నారు.ఈసందర్భంగా ప్రభుత్వ విప్‌గా తన నియామకానికి సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు.ఈభేటీలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.మరో కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాశ్కీ గౌడ్,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్,మందుల సామేలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలం....



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అమలుకు నోచుకోలేని పథకాలు ఇస్తామని చెప్పి నెరవేర్చడంలో విఫలం చెందిందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన, జిల్లాలోని స్థానిక సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర పప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్ వేముల నరేష్, గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా పాల్గొన్నారు.

## చండీగఢ్ రాష్ట్రపతి పర్యటనలో నాట్య ప్రదర్శన ఇవ్వనున్న నిఖిత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఈనెల 29న చండీగఢ్ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో నాట్య ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుండి యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన ఒకే ఒక కూచిపూడి నాట్య కళాకారిణి బడుగు నిఖిత ఎంపికైనట్లు తండ్రి హెడ్ కానిస్టేబుల్ బడుగు శివ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంజాబ్ యూనివర్సిటీ 73వ స్నాతకోత్సవం కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భారత రాష్ట్రపతి అధికారికంగా హాజరు కానున్న కార్యక్రమంలో నికిత నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు పేరు ఖరారు చేశారని తెలిపారు. గురువారం త్రివేణి సాహితీ సంఘం, కెవిటి స్పోర్ట్స్ క్లబ్, తడక కల్పన ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా 40వ పురస్కార వేడుకలలో కుమారి బడుగు నికితకు సాంస్కృతిక రంగంలో ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తూర్పు మల్లారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మార్కండేయ స్వామి, ఆలయం చైర్మన్ డా.సీత సత్యనారాయణ, త్రివేణి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తడక యాదగిరి పాల్గొన్నారు.

## తెలంగాణ గద్దర్ ఫిలిమ్స్ అవార్డు పురస్కారం అందుకున్న డాక్యుమెంటరీ డైరెక్టర్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ ఫిలిమ్స్ అవార్డు 2025కు భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం చేసిన యూనిటీ ది మాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ డాక్యుమెంటరీ సామాజిక బాధ్యత, చారిత్రక నేపథ్యం కలగలిసిన ఉత్తమ డాక్యుమెంటరీకి గద్దర్ అవార్డు లభించింది. శుక్రవారం హైదరాబాదులోని శిల్పకళా వేదికలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మాత టిఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు చేతుల మీదగా ఈ పురస్కారాన్ని చిత్ర యూనిట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రచయిత, దర్శకుడు బడుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ గౌరవం నా బాధ్యతను మరింత పెంచిందని, కొండా లక్ష్మ ణ్ బాపూజీ జీవితం కథను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం దక్కడం సంతోషదాయకమని, తన విజయానికి సహకరించిన నిర్మాతలు చిరందాసు శ్రీకాంత్, ధనంజయ, నటుడు మైమ్ మధులకు ప్రత్యేకతలు తెలిపారు.



## యంత్రాలతో రైతులకు మేలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఆధునిక వ్యవసాయ యంత్రాలతో రైతులకు ఎంతో మేలు ఉపయోగకరంగా ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని మండల ఏఓ శైలజ కోరారు.వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా పోచంపల్లి వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్న 2వ విడతగా లబ్ది దారులకు 5 రోటో వీటర్లు,3 స్ట్రా బెయిలర్స్ అందజేశారు. మండల వ్యాప్తంగా సుమారు 29వేల ఎకరాలలో వరి సాగు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.వరి గడ్డి సేకరణకు యంత్రాలు రైతులకు కష్టాన్ని తగ్గిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు యాదరెడ్డి పాల్గొన్నారు.

## శివాలయ రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వర స్వామి దేవాలయం తూర్పు భాగమున 3 అంతస్తుల రాజగోపురం నిర్మాణ పనులకు శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తుల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. దాతల ఆర్థిక సహకారంతో రూ. 30 లక్షల వ్యయంతో శివాలయం ముందు తూర్పు భాగంలో రాజగోపురం నిర్మాణం చేస్తున్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. శివాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గజ్జి ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, అర్చకులు సుబ్రమణ్యశర్మ, రెంటాల శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పట్ల హర్షం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రకటించిన బడ్జెట్‌లో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ 475 హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని గత ప్రభుత్వం పలుమార్లు చెప్పి అమలు చేయలేదన్నారు. ఈ పథకం వలన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో అడ్మిషన్లు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. హర్షం వెలుబుచ్చిన వారిలో టిజిజెఎల్‌ఏ 475 రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ చారగుండ్ల కృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుణగంటి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాస్ ఉన్నారు.

## అభినందనీయం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని దోసపహాడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షనీయమని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న అభినందించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలోని ప్రహరీ గోడపై చిత్రపటాలను వేయించడానికి పూర్వ విద్యార్థి మల్లెపల్లి వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జానీవర్మ, మాజీ విద్యాకమిటి చైర్మన్, ఆర్టిస్ట్ పెద్దపంగ కరుణానిధి, ఉపాధ్యాయులు కళ్యాణి, విజయకుమారి, వెంకన్న, విప్లవ కుమార్ పాల్గొన్నారు.





## మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి,మునుగోడు మాజీ ఎంపీపీ సత్యం,మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో 950 సర్వే నెంబర్‌లో గల వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలను 22A Act 1908, POT Act 1977 ప్రకారం నిషేధిత జాబితా నుంచి తొలగించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ యాదవ్, జివిలికపల్లి వెంకటేష్, బోట్ల మహేష్, బాల్ద లింగం, నల్ల జహంగీర్, బాల్ద ఐలయ్య శ్రీకాంత్, ఎలేందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన లారి డ్రైవర్ కొంపల్లి రమేష్ ఇటీవల లారిపై నుండి క్రింద జారి పడటంతో లారి విరగిపోయి ఆస్పిటల్‌లో చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న తమ తోటి లారి డ్రైవర్లు, ఓనర్లు కలిసి గాయపడిన రమేష్‌ను పరామర్శించి ది లారి ఓనర్స్ అసోసియేషన్ చండూరు ఆధ్వర్యంలో 24వేల రూపాయల ఆర్థిక సహాయంను శుక్రవారం కొంపల్లి రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ది లారి ఓనర్స్ అసోసియేషన్ చండూరు అధ్యక్షుడు బోయపల్లి లింగస్వామి, ఉపాధ్యక్షుడు మాదగోని వెంకన్న గౌడ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వీరమల్ల ముత్యం, కోశాధికారి అనంతుల మల్లేశం పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పెండ్యాల వినోద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ తేజంరెడ్డి హాజరై మాట్లాడుతూ బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ఇసుకను ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను పక్క గ్రామాల్లో డంపు చేసి అక్కడి నుండి ట్రాక్టర్ల ద్వారా లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారని ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే అలాంటి వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దయాకర్‌రెడ్డి, రెవెన్యూ జిపివో సైదులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఆరా....



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎంపిడివో ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు వివరాలను తెలుసుకొని, ఇండ్లు మంజూరు అయిన వారికి కట్టుకునే స్థోమత లేక పోయిన వారి వివరాలను తీసుకొని, కొత్త ఇండ్ల మంజూరుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో ఇండ్లు లేని వారి వివరాలను కూడా సేకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపివో సలీం, పంచాయతీ సెక్రటరీ ప్రియాంక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో ఈనెల 26వ తేది నుండి 28వ తేది వరకు శ్రీ సీతారామ చంద్ర స్వామి త్రియాహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటి చైర్మన్ నాయిని మాధవరెడ్డి అన్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆలయంలో కమిటి సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరణ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలు, శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారామ కళ్యాణం, శనివారం తేరు ఊరేగింపు నిర్వహించబడుతుందని అన్నారు. ఇట్టి దైవ కార్యంలో గ్రామ ప్రజలందరు పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీల లక్ష్మయ్య, ఆలయ కమిటి సభ్యులు బుచ్చిరెడ్డి, బొడిగె సాంబశివగౌడ్, చందా ధనుంజయ, గంట శ్రీను, దాచేపల్లి నరేందర్, ఆకుతోట లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అడుగడుగునా రైతులకు అవాంతరాలే ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు.రైతుబంధు,రైతుబీమా,యూరియా మొదలుకొని పంట పండించి అమ్మే అంతవరకు కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,సర్పంచులు గొర్ల వీరయ్య,బంటు రవి,కే.సైదిరెడ్డి,బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు,వెంకట్‌రెడ్డి,నాయకులు సోమ యాదగిరి,పెండెం సదానందం,సామ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

## వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకే వైద్య శిబిరాలు



**ప్రజాపక్షం/నిడమనూరు:** గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కెవి అరవింద్ అన్నారు,ప్రజాపాల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వ్యాధులకు సంబంధించి నిపుణులు అయిన వైద్యులచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు హాజరై తమకు ఉన్న ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు వివరించారు. సుమారు 160 మంది పేషెంట్లు హాజరైనట్లు డాక్టర్ తెలిపారు.అంతకు ముందు వైద్య శిబిరాన్ని నిడమనూరు సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్ ప్రారంభించే ప్రసంగించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రమ్య, సూపర్వైజర్లు మేరీ స్టెల్లా,వైద్య సిబ్బంది సోమయ్య,వినయ్ కుమారి,మంజుల,పద్మ,సుచిత్ర తదితరులు ఉన్నారు.



## కోడి పిల్లల పంపిణీ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుని మర్రిగూడలో మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఒక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకం కింద 25 మహిళా సంఘాలకు చెందిన 102 మంది లబ్ధిదారులకు కోడి పిల్లలను పంపిణీ చేశారు.ప్రతి లబ్ధిదారికి 18 కోడి పిల్లలను అందజేశారు.ఏపిఎం వెంకటేష్ మాట్లాడుతూ మహిళలు చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా స్వయం సమృద్ధి సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,సమాఖ్య కార్యదర్శి అనూష,సీసీలు సావిత్రి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల శివారులోని బలపాల గుట్ట సమీప ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈప్రమాదం చోటుచేసుకుంది .ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి ఎరగండ్లపల్లి సర్పంచ్‌కు సమాచారం అందించారు.ఆయన తన సొంత అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని మాల్‌లోని ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం.ఈప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికులు,కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈఏర్పాటు చేయడం విశేషం. గ్రామ అభివృద్ధిలో ముందంజలో నిలుస్తున్న రాంరెడ్డిపల్లి,సర్పంచ్ పాలకవర్గం సమష్టి కృషితో అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోంది. సర్పంచ్ మానవత్వాన్ని చాటిన ఈ కార్యక్రమంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఇతర గ్రామాలకు ఇది స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంవస్తాకొండూరు ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కూరెల్లి ఎల్లయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడంతో శుక్రవారం ఆయన కుటుంబానికి పిఆర్‌టియూటిఎస్ సంక్షేమ నిధి నుండి రాష్ట్ర సంఘం తరుపున రూ. లక్ష చెక్కును ఎంఎల్‌సి పింగిలి శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పిఆర్‌టియూ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, రాష్ట్ర అడిట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూధన్ పాలొన్నారు.





## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/అర్వపల్లి** ః కాసర్లపహాడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, మండల అధికారులుగా, రాజకీయ నాయకులుగా వివిధ పాత్రలు పోషించి మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుకుల్ల వెంకటేశ్వర్లు, ఏఏపిసి చైర్‌పర్సన్ నూర్జాబేగం, సర్పంచ్ మంచాల లలితా రాంమూర్తి, ఉపసర్పంచ్ బుషిపాక శ్రీనివాస్, ఉపాధ్యాయులు దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్, కోన పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంజయ్యకు నివాళులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలకేంద్రంలో సీనియర్ రిపోర్టర్ అధిమూలం శ్రీనివాస్ తండ్రి, ఆలేరు ఎమ్మెల్యే పిఆర్వో ఆదిమూలం సురేష్ పెద్దనాన్న, సీనియర్ నాయకులు, భాగవత కళాకారుడు ఆదిమూలం అంజయ్య గుండె పోటుతో మృతిపట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విచారం వ్యక్తం చేసి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. శుక్రవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని భాగంగా అధిమూలం( మేర) అంజయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా మానిటరింగ్ కమిటీ

**ప్రజాపక్షం/అర్వపల్లి** ః మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి మానిటరింగ్ టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను, విద్యార్థుల జవాబు పత్రాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు కోతి రమేష్, గుండేటి లక్ష్మ ణ్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు రాము లు, శోభ, మల్లికార్జున గౌడ్, విజిత, శేఖర్ పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ పంటపై అవగాహన



ప్రజాపక్షం/చండూరుః మండలంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హార్టికల్చర్ ఆఫీసర్ విద్యా సాగర్ హాజరై ఆయల్ ఫామ్ పంట గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగు చేసే విధానం, పంటకు అనువైన నేలలు,ఆయిల్ ఫామ్ మార్కెటింగ్ గురించి వివరించారు. ఏఓ చంద్రిక మాట్లాడుతూ పంట మార్పిడి విధానం, దాని వలన కలిగే లాభాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగార్జున, పవన్, అనూష, శోభా, శ్రీలేఖ, పద్మజ ,రైతులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/రామన్నపేట** : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోధాస్ సత్యనారాయణ తండ్రి బిక్షపతిని సన్మానించిన గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్. అనంతరం మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు అందిస్తామని పేర్కొన్నారు. కమిటీ వివరాలు గౌరవాధ్యక్షులుగా భోదాస్ లక్మినారాయణ, భోదాస్ పెద్ద ఎల్లయ్య, వరికుప్పల మల్లేష్, ఉపాధ్యక్షులుగా దండుగుల శ్రీనివాస్, వరికుప్పల నగేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లపు అశోక్, కోశాధికారిగా వరికుప్పల స్వామి, ప్రచార కార్యదర్శులుగా భోదాస్ వెంకటేష్, వరికుప్పల రాజమల్లు, కార్యవర్గసభ్యులుగా పల్లపు శ్రీనివాస్, కుంచం శ్రీను, పల్లపు మల్లేష్, భోదాస్ మహేష్, భోదాస్ చిన్న నర్సింహా, వరికుప్పల బాబులను నూతన కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సన్మానం చేసి, వడ్డెర సంక్షేమం కోసం కృషి చేయాలని తీర్మనం చేశారు.

## బూరుగడ్డ ఆలయ చైర్మన్‌గా యరగాని భిక్షంగౌడ్ ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డలో వేంచేసిన శాల్మలికంద ఆది వరహ లక్ష్మి నర్సింహా వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్‌గా యరగాని భిక్షంగౌడ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ హైద్రాబాద్ ఉత్తర్వులు అనుసరించి బూరుగడ్డ ఆదివరహాలక్ష్మి నర్సింహా వేణుగోపాల స్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటులో భాగంగా ఆలయ ఆవరణలో దేవాలయ దర్మదాయ శాఖ మిర్యాలగూడెం డివిజన్ ఇన్స్‌పెక్టర్ సంతోష్‌రెడ్డి ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రత్యేక సమావేశంలో యరగాని బిక్షంగౌడ్ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కర్యకర్తలుగా యరగాని సతీష్, పార్వతబోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, పిట్టల గురవయ్య, అద్దంకి సంధ్య, కస్తాల శంకర్, ముడుంబై హరిష్‌కుమారాచార్యులు ఎక్స్ ఆఫీసియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపి లక్ష్మ ణరావు, గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు, మార్కెట్ కమిటి చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, సాముల శివారెడ్డి, గూడెపు శ్రీనివాస్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంగరి సత్యనారాయణ, మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/రామన్నపేట** : ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు, ముస్లిం కుటుంబాలకు బిజెపి రాష్ట్ర నాయకులు చిన్న పాక శ్రీనివాస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లాహ్ కరుణ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ రంజాన్ ముబారక్ తెలిపారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు, ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లాహ్ కరుణ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ రంజాన్ ముబారక్ తెలిపారు.

### కాంగ్రెస్‌తోనే మైనార్టీల అభివృద్ధి

**ప్రజాపక్షం/చివ్వెంల** ః కాంగ్రెస్ పార్టీతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మజీర్‌లో రంజాన్ పండుగ సందర్భంగా తన స్వంత ఖర్చులతో మహిళలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, నాయకులు నంద్యాల సోమిరెడ్డి, కొణతం అప్పిరెడ్డి, నాగు నాయక్ పాల్గొన్నారు.



### రిపోర్టర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఆరె నరసింహాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.





## ఎమ్మెల్యేకు సత్కారం

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్‌గా నియమితులైన గౌరవ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన రామన్నపేట కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దిన్, డిసిసి కార్యదర్శి కొత్తపల్లి జాన్ అబ్రహం కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డు సురేందర్రావు, జెల్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

## జనగామలో పోచంపల్లి బ్యాంక్ 21వ బ్రాంచ్ ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా తన బ్రాంచ్లను విస్తరిస్తూ కార్పోరేట్ బ్యాంకులకు దీటుగా నిలుస్తున్న పోచంపల్లి బ్యాంక్ 21వ బ్రాంచ్‌ను నేడు జనగామలో ప్రారంభిస్తున్నట్లు ఆ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులకు ఉత్తమ సేవలు డిజిటల్ ప్లాట్ ఫామ్, ప్రత్యక్ష స్ట్రీమ్ ద్వారా ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో వ్యక్తిగత, వాహనాలు వ్యాపార రంగాలకు రుణాలను అందిస్తూ షెడ్యూల్ బ్యాంకుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, బ్యాంకు డైరెక్టర్ సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని వేల్పుపల్లి, గుజ్జవాని కుంట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్‌లు గుండా సిద్దులు, దూపసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో 343 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్, గోపాల్ మిత్రలు హర్ష, మహేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆర్‌డిఓకు వినతి

**ప్రజాపక్షం/డిండి;** భారతీయ జనతా పార్టీ దేవరకొండ రూరల్ మండల అధ్యక్షులు నేనావత్ రామునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డివో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ నెరవేర్చలేని రాష్ట్ర ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు శేఖర్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజయ్య, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంజి, నాయకులు భాస్కర్, శంకర్, జయరాములు, శంకర్ పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/భువనగిరి** ః భువనగిరి పట్టణంలో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్ చదవడానికి ఈద్గాలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ ఏర్పట్లను ఆర్డీఓ కృష్ణ రెడ్డి, తహసీల్దార్ జగన్, మున్సిపాలిటీ కమిషనర్ రామలింగం, చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పరిశీలించారు.

